ప్రజాశక్తి

బుధవారం 16 ఆగస్టు 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా







గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి. సిఎం జేబుకు బ్యాడ్జీ పెడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు (అంతర్‌చిత్రంలో)

అభివృద్ధికి పునరంకితం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం జగన్, మంత్రి రోజా ● ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు ప్రదానం

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాల్లో ముందుకు సాగుదామని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఇందకు సమిష్టిగా కషి చేద్దామని పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు. మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో మంత్రి ఆర్‌కె.రోజా, కలెక్టర్ రాజాబాబు, ఎస్‌పి జాషువా పాల్గొన్నారు. విజయవాడ ఎఆర్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, డిఆర్‌ఒ కె.మోహన్‌కుమార్ పాల్గొని ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. విజయవాడ నగర పాలక సంస్థలో జరిగిన వేడుకల్లో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ దినకర్ పాల్గొన్నారు. పోలీసుల నుండి గౌరవ వందన స్వీకరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్రోద్యమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల స్ఫూర్తిని నింపుకొని అభివద్ధికి పునరంకితమవుదామన్నారు. కుల మత ప్రాంతాల పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా నవరత్నాల పేరుతో ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. అనంతరం ఆయా విభాగాలు ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)



గౌరవ వందనం స్వీకరిస్తున్నమంత్రి ఆర్‌కె రోజా

అవినీతి మత్తులో మైనింగ్ శాఖ

ఇసుక రీచ్‌లలో అదనపు వసూళ్లు

ప్రభుత్వం నిర్ణయించిన టన్ను ఇసుక ధర రూ. 475

వసూలు చేస్తున్నది రూ. 800

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

"నిద్రపోయే వారిని లేపొచ్చు, కానీ నిద్ర నటించే వారిని లేపలేం" అన్న నానుడికి కృష్ణా జిల్లా మైనింగ్ అండ్ జియోలజీ అధికారులు అతికినట్టు సరిపోతారు. టన్ను ఇసుక ఎంతకు విక్రయించాలో ప్రధాన పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్న ఈ శాఖ అధికారులు...కాంట్రాక్టు సంస్థలు అధిక ధరలకు విక్రయిస్తున్నా మిన్నకుండిపోవడమే దీనికి ఉదాహరణగా చెప్పొచ్చు. అవినీతి మత్తులో జోగుతున్న మైనింగ్ శాఖ అధికారులు ఆశాఖ పరిధిలో జరుగుతున్న అక్రమాలను పట్టించుకోకుండా మిన్నకుండి పోయారనే ఆరోపణలు వస్తున్నాయి.

టన్ను ఇసుకకు వినియోగదారుల నుంచి రూ.475 మాత్రమే వసూలు చేయాలని మైనింగశాఖ ప్రకటనలు ఇస్తోంది. అయితే కృష్ణాజిల్లా శ్రీకాకుళం రీచ్ వద్ద టన్నుకు రూ.800 వసూలు చేస్తున్నారు. 15 రోజుల నుంచి ఈ రీచ్ వద్ద నిలువు దోపిడీ జరుగుతున్నా మైనింగ్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. వినియోగదారులు ఫిర్యాదు చేసే అవకాశం లేకుండా ఉండేందుకు బిల్లుపై నగదు వివరాలను ముద్రించడం లేదు. ఇటీవల కాలంలో ఇసుక ధరలు రెట్టింపయ్యాయి. 35 టన్నుల లారీ ఇసుక మచిలీపట్నం చేరాలంటే రూ.40 వేలు చెల్లించాల్సి వస్తోంది.

పారదర్శకతకు పాతర...అక్రమాలకు ఊతం

కృష్ణాజిల్లా పరిధిలో ప్రకాశం బ్యారేజీకి దిగువున 64 కిలోమీటర్ల పరిధిలో పెనమలూరు మండలం చోడవరం మొదలు పెదపులిపాక, కాసరనేనివారిపాలెం, మద్దూరు, వల్లూరుపాలెం, రొయ్యూరు, తోట్లవల్లూరు, శ్రీకాకుళం, పాపవినాశనం, నిమ్మగడ్డ, నడకుదురు, బొబ్బర్లంక తదితర ప్రాంతాల్లో 23 ఇసుక రీచ్‌లున్నాయి. ఇసుక తవ్వకాలకు అనుమతి ఉన్న రీచ్‌లు, ఆయా

(మిగతా 6లో)





మాట్లాడుతున్న నెట్టెం రఘురాం

19న లోకేష్ పాదయాత్ర ప్రవేశం

21 వరకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు ఉమ్మడి కృష్ణాజిల్లాలో జరిగే టిడిపి 'యువగళం' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టిడిపి శ్రేణులు సిద్ధమవుతున్నాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో నారా లోకేష్ యువగళం పాదయాత్రపై మంగళవారం ఆటోనగర్‌లోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఆపార్టీ కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, నెట్టెం రఘురామ్ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల బాధ్యులతో సమావేశాన్ని నిర్వహించి, యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేసేదానిపై చర్చించారు. నిర్ణయించిన షెడ్యూల్ వివరాల ప్రకారం. ఈనెల 19వ తేదీ

(మిగతా 6లో)

అటవీ శాఖలో నిలిచిన

ఉపాధి పనులు

మూడేళ్లుగా ఇదే దుస్థితి

నిధుల కేటాయింపులో ఉదాసీనత

మోడువారిన సోషల్ ఫారెస్ట్రీ నర్సరీలు

కూలీలకు కరువైన ఉపాధి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

అటవీ శాఖ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఇజిఎస్) కింద పనులు లేకుండా పోయాయి. నిధుల సమస్యతో గత మూడేళ్లుగా ప్లాంటేషన్, వనసంరక్షణ పనులు నిలిచిపోయాయి. నర్సరీలన్నీ మూత పడటంతో ఎలాంటి పనులు చేపట్టడం లేదు. దీంతో ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద పని చేసే కార్మికులకు అటవీ శాఖ విభాగంలో ఉపాధి లేకుండా పోయింది. ఎన్టీఆర్‌జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. అటవీ విభాగమైన సోషల్ ఫారెస్ట్రీ చాలా కీలకమైంది. దీనిద్వారా పర్యావరణ సంరక్షణకు, పచ్చదనం పెంపునకు అవసరమైన మొక్కలు పెంచడం, వాటిని సరఫరా చేయడం చేస్తుంటారు. అందుకు అవసరమైన నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలను సంరక్షించడం, పర్యవేక్షించడం సామాజిక వన విభాగం ప్రధాన కర్తవ్యం. ఉమ్మడి కృష్ణాజిల్లాలో సుమారు 20 వరకు నర్సరీలు ఉండేవి. విభజన అనంతరం ఎన్టీఆర్ జిల్లాలో కేవలం 5 నర్సరీలే ఉన్నాయి. షేర్ మొహమ్మద్ పేట (ఎస్‌ఎంపేట), నందిగామ, పరిటాల, ఇబ్రహీంపట్నం, విస్సన్నపేటల్లో సామాజిక వన విభాగానికి సంబంధించిన నర్సరీలున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ నర్సరీలే. ఒక్కో దానిలో 2 లక్షల మొక్కలను పెంచే సామర్థ్యం కలిగినవి. విత్తనాలు చల్లిన నాటి నుంచి మొక్కలు నాటేంత వరకు వీటి సంరక్షణ చేస్తుండాలి. సంరక్షణ నిమిత్తం ఒక్కో మొక్కకు రూ.30 వరకు ఖర్చు చేస్తుంటారు. మొక్కల వయసులు, సైజులు, రకాలను బట్టి ఈ వ్యయం ఆధారపడి ఉంటుంది. ఆమేరకు గతంలో నిధులు కేటాయించేవారు. సుమారు రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు విడుదల చేసేవారు. ఈ నర్సరీల్లో అధిక శాతం పనులు ఉపాధి హామీ పథకం కింద నిర్వహించే వారు. విత్తనాలు నాటడం, మొక్కలు పెరిగి పెద్దవైన తర్వాత వాటిని వేరు చేయడం, ప్రత్యేకంగా తయారు చేసిన బ్యాగ్‌ల్లోకి మార్చడం, నీళ్ల పట్టడం, పాదులు తీయడం, ఎరువులు వేయడం వంటి వన సంరక్షణ పనులన్నీ ఉపాధి హామీ కూలీల ద్వారానే చేపట్టేవారు. ఒక్కో నర్సరీలో ప్రతి రోజూ సగటున 50 మంది కార్మికులకు పనులు లభించేవి. అవసరాన్ని బట్టి వీరి సంఖ్య

(మిగతా 6లో)



మువ్వన్నెల జెండా రెపరెపలు



17వ డివిజన్‌లో జెండా ఎగరవేస్తున్న కాశీనాథ్



కెబిఎన్ కాలేజీ రిక్షా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేసిన మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, సూరిబాబు



మైలవరంలో ...

ప్రజాశక్తి-విజయవాడ : కృష్ణలంక 21,22,17 డివిజన్లలో పౌరసంక్షేమ సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 21వ డివిజన్‌లో పౌరసంక్షేమ సంఘం జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



22వ డివిజన్‌లో వేడుకల సందడి...

నగర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల కృష్ణ, కోరాడ రమణ, తదితరులు పాల్గొన్నారు. 22వ డివిజన్‌లో జాతీయ జెండాను సిఐటియు తూర్పు సిటీ కమిటీ ఉపాధ్యక్షులుబత్తుల చిన్నారావు ఆవిష్కరించారు. అనంతరం హిందూ, ముస్లీం, క్రిష్టియన్ భాయ్‌భాయ్ అంటూ ఐక్యతను చాటే విధంగా వేషధారణతో డివిజన్‌లో బైక్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజాసంఘాల నాయకులు కాయలకుమారి (ఐద్వా), జె.కొండ (డివైఎఫ్ఐ), విజ్జి అప్పారావు (సిఐటియు), నాయకులు తాతాసాంబయ్య, కాయల లక్ష్మణ, వాజా శ్రీనివాసరావు, విజ్జి దమయంతి తదితరులు పాల్గొన్నారు. 17వ డివిజన్‌సుందరయ్య గ్రంథాలయం వద్ద జాతీయ జెండాను సిపిఎం మాజీ ఫ్లోర్‌లీడర్ దోనేపూడి కాశీనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.చంద్రశేఖర్, కందుకూరి వెంకటేశ్వర్లు, 15వ డివిజన్ కళానగర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. జాతీయ జెండాను టి.పోతురాజు అవిష్కరించగా, సిఐటియు తూర్పు సిటీ అధ్యక్షులు విబి.రాజు రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి రాంబాబు, పి రామారావు, టి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



వీరులపాడులో....

వన్‌టౌన్ : సిఐటియు విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం వివిధ చోట్ల జాతీయ పతాకాలను ఆవిష్కరించాయి. వీటిల్లో కొత్తపేట, కేబీఎన్ కాలేజీ వద్ద రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గాదే ఆదిలక్ష్మి జాతీయ జండాను ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు కే.సూరిబాబు, పి.సూరిబాబు, కనకారావు, నూకరాజు, అప్పన్న, గణేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు. వించిపేట, నైజం గేట్ సెంటర్లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డాక్టర్ భార్గవి జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జానీ, శ్రీను, కరిముల్లా, సుభాషినీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. భవానీపురం చర్చి సెంటర్లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు నగర నాయకులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు జండా ఆవిష్కరించారు. ఆటో యూనియన్ నాయకులు కరిముల్లా, శ్రీను, వెంకటేశ్వర, వెంకటరెడ్డి, నరేంద్రరెడ్డి, అశ్వద్ధామ తదితరులు పాల్గొన్నారు. మల్లికార్జునపేటలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ జరగగా, విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలను చూపి పేరు చెప్పాలనే పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వి.సాంబులు, తదితరులు పాల్గొన్నారు. వన్‌టౌన్ వస్త్రలతలో షాప్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి వై.సుబ్బారావు జాతీయ జెండాలను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : సిపిఎం మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కష్ణారెడ్డి, అప్పిరెడ్డి, మోహనరెడ్డి పాల్గొన్నారు.

కంచికచర్ల : సిపిఎం కార్యాలయం ఎదుట పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ షేక్ మస్తాన్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జం భూషణం, సాంబశివరావు పాల్గొన్నారు.

వీరులపాడు : వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు చాట్ల రవి సుందర్రావు లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొని జాతీయ స్వాతంత్రం ఉద్యమ ఆవిష్కృత గురించి వివరించారు.

ప్రజాశక్తి-గంపలగూడెం: ఎందరో పోరాటయోధుల త్యాగ ఫలితం ఈ స్వాతంత్ర దినోత్సవ సంబరాలని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ తెలిపారు. మంగళవారం స్థానిక సచివాలయం వద్ద నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈవో గోగిరెడ్డి కష్ణారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొని ప్రసంగించారు. అదేవిధంగా మండల పరిషత్ వద్ద ఎంపిపి శ్రీలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్సై పి రాంబాబు, పతాకావిష్కరణ చేయగా, మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.

విజయవాడ అర్బన్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సుసంపన్నమైన, సార్వభౌమ భారతదేశం కోసం నిస్వార్థంగా పోరాడిన మన దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందామని ఎన్ఎస్ఈ ఎండీ అండ్ సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రముఖ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, మహోన్నతమైన భారతదేశ స్ఫూర్తిని ప్రతిధ్వనిస్తూ, పరివర్తన, వద్ధి, అభివద్ధి యొక్క శిఖరంపై నిలబడి ఉన్నాం. క్యాపిటల్ మార్కెట్ నిర్మాణం, దేశ నిర్మాణం, ఉద్యోగాల కల్పనకు ఉత్ప్రేరకంగా ఉండటంపై ఎన్ఎస్ఈ దష్టి సారించింది.

మైలవరం : మైలవరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ గ్రంథాలయం వద్ద 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జండా ఆవిష్కరించడం జరిగింది, పార్టీ సీనియర్ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కరీం జెండా ఆవిష్కరించారు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రావు రమేష్ బాబు గాంధీ గారి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సిహెచ్ సుధాకర్, కాపాదేవేంద్రనాథ్, ఎస్ ఇసాక్, ప్రత్తి పాటి నాగేశ్వరరావు, ఆర్ సుబ్బారావు, కార్మికులు పాల్గొన్నారు.



కంచికచర్లలో సిపిఎం కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న నాయకులు..



వేడుకల్లో ఎన్ఎస్ఈ ఎండీ అండ్ సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్



గంపలగూడెంలో...

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీ సెస్ నాల్గోతరగతి ఉద్యోగుల పరస్పర సహ కార సంఘం హౌస్‌బిల్డింగ్ సొసైటీ అధ్యక్షు లు మహ్మద్ రఫీ తిరువూరులో ని స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్రం రావడానికి ప్రాణాలర్పించిన అమరవీరుల గురించి వివరించారు, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి వేషధారణలో పలువురిని అలరించారు.

ఎంఎంసి కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు మంగళవారం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ చేతులమీదుగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఎంఎల్‌సి మాట్లాడుతూ కార్మికులకు ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకొచ్చి, నిరుపేదలకు సైతం కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్యం అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యండ్రపల్లి శ్రీనివాసరావు, నెలకుదిటి నాగేశ్వరరావు, వడ్డేల్లి సాంబశివరావు, మనబోతుల శ్రీ రామ, వీరంకి వీరాస్వామి, మాజీ ఎంపిపి కళావతి, శాకమూరు స్వర్ణలత, పలువురు నాయకులు పాల్గొన్నారు.

14వ రోజు రాజన్న ఉచిత భోజనం

జగ్గయ్యపేట: పట్టణంలోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ జి వి డి ప్రసాద్ జన్మదినం సందర్భంగా సోమవారం అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అభాగ్యులకు, అనాథలకు, నిరుపేదలకు, జగ్గయ్యపేట పట్టణానికి వివిధ పనుల మీద వచ్చే వారి ఆకలని తీర్చడానికి ఈ రాజన్న ఉచిత భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 730 మందికి పైగా రాజన్న ఉచిత భోజనం చేశారు.

మెగా జాబ్‌మేళా పోస్టర్ ను ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్కిల్ ఏపీ, ఏపీ.ఎస్.ఎస్.డి.సి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో 18న శుక్రవారం నందిగామ పట్టణంలోని కె.వి.ఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాద బాధితుడికి ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రమాదవశాత్తు గాయపడిన చిన్ననాగుల్ మీరాను నియోజకవరగటిడిపి ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన షేక్ చిన్న నాగుల్ మీరా వారి కుటుంబ సభ్యులతో కలిసి బైక్‌పై ఖమ్మం జిల్లా మర్సుమల్లి నుండి స్వగ్రామమైన గౌరవరం వస్తుండా పెనుగంచిప్రోలు వద్ద బైక్ జారి పడపోయారు. ఆస్పత్రిలో ఉన్న చిన్న నాగుల్ మీరాను శ్రీరాం రాజగోపాల్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తాతయ్యతో పాటు జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గౌరవరం గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, షేక్ మేరా హుస్సేన్, తదితరులు ఉన్నారు.

జయహో భారత్ "ఆర్ట్ కాంటెస్ట్"కు భారీ స్పందన

ప్రజాశక్తి-విజయవాడ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జయహెూ భారత్ "ఆర్ట్ కాంటెస్ట్" మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పెద్ద ఎత్తున జరిగింది. దీనిలో భాగంగా అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ కూడా జరిగాయి. 600 మంది ఆర్ట్ వేసే పిల్లలు, మరో 500 మంది వారి తల్లిదండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది. సబ్‌జూనియర్స్‌అయిన 1,2,3 తరగతుల విద్యార్థులకు జాతీయ పతాకానికి శాల్యూట్, జూనియర్ విభాగం అయిన 4,5,6 తరగతుల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, అలాగే సీనియర్స్ విభాగం అయిన 7,8,9 తరగతుల విద్యార్దులకు నేను కలలుగన్న నా దేశం అనే అంశాలపై ఆర్ట్ కాంటెస్ట్ నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఎంతో సృజనాత్మకంగా, విభిన్నమైన కోణంలో ఆర్ట్ వేసి వారి ప్రతిభను ఈ వేదిక మీద ప్రదర్శించారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జరిగిన చిత్రకళా పోటీలలోని విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మెమెంటో, ప్రశంసాపత్రాలను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందుకున్నారు.


మొవ్వలో...


గుడివాడలో...


అవనిగడ్డలో...

ఘనంగా జెండా పండుగ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు కృష్ణాజిల్లాలో మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయా పార్టీల ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొడాలి సురేష్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ అబ్దుల్ రహెమాన్ మస్తానా, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వి.ఎసేబు జాతీయ జెండాను ఎగురవేశారు. **ప్రజాశక్తి-గూడూరు:** ండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు గూడూరు గ్రామంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, సర్పంచ్ లింగం సులోచన రాణి, విజయకుమార్, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ తలుపుల. వెంకట కష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:** జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. కష్ణా యూనివర్సిటీలో వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి.జ్ఞానమణి ఎన్‌సిసి క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బందికి సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.రామిరెడ్డి, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.కె.సుందర కృష్ణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.బాబ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం:** ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు వీరంకి కుసుమ, కె.చంద్రశేఖర్ గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.ఎస్.వి.శేషగిరిరావు పాల్గొన్నారు. గన్నవరం పోలీస్ స్టేషన్లో సీఐ కనకారావు, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నరసింహారావు, ఎండిఓ ఆఫీస్‌లో ఎంపీపీ అనగాని రవి జెండా ఎగురవేశారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో త్రివర్ణ పాతాకాన్ని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నిడమర్తి రామారావు ఎగరవేశారు. వైసిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామిశెట్టి అంజనీ కుమారి, ఎంపీపీ అనగాని రవి, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, వైస్ ఎంపీపీ శివనాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** కష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని యూనియన్ అధ్యక్షులు రావుల దావీదు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, పెనిగళ్ల వసంతరావు, సిఐటియు మండల అధ్యక్షుడు మహమ్మద్ కరీముల్లా, యూనియన్ నాయకులు వర్క్ ఆటో వర్కర్స్ పాల్గొన్నారు. తహశీల్దార్ కె.గోపాలకష్ణ, ఎంపీపీ కోట విజయ రాధిక జెండా ఎగురవేవారు. టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముమ్మనేని నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మెకానిక్‌లకు దుస్తులు అందజేశారు. చల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో సొసైటీ చైర్మన్ పాగోలు నాగ సీతా రామారావు (ఫణి) జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు:** ముందునూరులో మొవ్వ నాగలక్ష్మి, కలువపాములలో పి.బాలస్వామి, కాటూరులో కొడాలి ఆశాజ్యోతి, ఆకునూరులో గోలి వసంతకుమార్, పెదవోగిరాల త్రిపురం శ్రీలక్ష్మి, చిన్నఓగిరాల ఎనిగండ్ల శిరీష, కడవకొల్లు మంగినేని సుధారాణి, ఉయ్యూరు పట్టణంలో చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు చీలి కల్పన, 15వ వార్డులో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికుల స్టాండ్ దగ్గర పట్టణ ఎస్సై వీర ప్రసాద జెండాలను ఎగురవేశారు. **ప్రజాశక్తి-మొవ్వ:** మొవ్వ న్యాయస్థానంలో న్యాయమూర్తి పి.రాజన్‌ఉదయ్ ప్రకాష్, పిఎస్ తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య కళాపీఠంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి:** సెయింట్ జోన్స్ హైస్కూల్లో 77 మీటర్ల జాతీయ పతాక జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ ఝాన్సీ సాబ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి:** వెంట్రప్రగడ గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వి.నాగభూషణం, ఎస్సై పి నాగ కళ్యాణి జాతీయ జెండాలను ఎగురవేశారు. **ప్రజాశక్తి-గుడివాడ:** స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పద్మావతి, కోర్టు భవన సముదాయాల ఆవరణలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం, ఆర్‌టిసి బస్టాండు ఎదురుగా ఉన్న ఆటోస్టాండు వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్.ఐ గుడివాడ వరప్రసాద్, ఎఎస్ఐ ఎస్.శంకరరావు, ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ), రైల్వే పోలీస్ స్టేషన్లో ఛీఫ్ బుకింగ్ అధికారి కె.ప్రభుదాసు, స్టేషన్ మాస్టర్ డి.రమేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎస్‌జిఆర్‌కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదివిన 87-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బిఎస్ శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు చీకటి రాంప్రసాద్, సముద్రాల దుర్గాప్రసాద్, వాసే మురళీ, ఆలమూరి సత్యనారాయణ, కొత్త సుబ్బారావు, రేమల్లి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గుడివాడ సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో 76 కిలోమీటర్ల సైకిల్ రైడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు మాగంటి శ్రీనివాసరావు, పొట్లూరి వంశీ, పుట్టగుంట సతీష్‌లు మాట్లాడుతూ స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్ నుండి ప్రారంభమైన సైకిల్ రైడ్ నియోజకవర్గం మొత్తం 76 కిలోమీటర్లు కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో తిరిగి అందరికీ ఆరోగ్యం, వ్యాయామం పట్ల అవగాహన కలిగించేలా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. 40మంది సభ్యులతో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రైడ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సైకిల్ రైడ్‌లో సభ్యులు గంటా సురేష్, రావి శ్రీహర్షచౌదరి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల:** మండల అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, జడ్పిటిసి ఏను వెంకటరమణకుమారి, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, మండల అభివద్ధి అధికారి విటల్‌పాల్ జెండాలను ఎగురవేవారు. ఐనపూర్ ఉన్నత పాఠశాలలో పసుమర్తి ఆంజనేయ శర్మ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** టిడిపి జిల్లా కార్యాలయంలో కొనకళ్ల నారాయణరావు, కొల్లు రవీంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాద్, బత్తిన దాస్, గోపు సత్యనారాయణ, కుంచె నాని, పిప్పళ్ల కాంతారావు, లంకే శేషగిరి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** వైసిపి కార్యాలయం వద్ద శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. కృష్ణ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దిడ్ల వీర రాఘవులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అవనిగడ్డలోని విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన వేడుకలలో మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి.లంకమ్మ ప్రసాద్, పాఠశాల చైర్మన్ రేపల్లె వెంకటకృష్ణారావు, మాజీ జెడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేమూరి రజినీ కుమారి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీ కష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, ఎంపీటీసీ కొప్పుల రాములమ్మ, పాల్గొన్నారు. **కంకిపాడు :** కంకిపాడు మండల పరిషత్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎన్.రాజ్యలక్ష్మి, కృష్ణకిషోర్ ఎగురవేశారు.

గుడివాడ అధికారులకు పురస్కారాలు









ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడకు చెందిన పలువురు అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుడివాడ రెవిన్యూ డివిజనల్ అధికారిణి పద్మావతి, డియస్‌పి పి.శ్రీకాంత్, టుటౌన్ సిఐ బి తులసిధర్, గుడివాడ మున్సిపల్ కమిషనర్ వడ్లాది మురళీకృష్ణ, గుడివాడ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి రోజా, కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.


బంటుమిల్లిలో...


చల్లపల్లిలో...


ఘంటసాలలో...


కృష్ణా వర్సిటీలో...


కంకిపాడులో...


పెదపారుపూడిలో...


ఉయ్యూరులో...

అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు
- ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ : స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో సేవలందిస్తూ జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దామని ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని ఏఆర్ పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, అడిషనల్ సిపి యం.సత్తిబాబు, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో కె. మోహన్ కుమార్ వివిధ శాఖల ద్వారా జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివద్ధిలో భాగస్వాములవుతున్న అధికారులను, ఉద్యోగులను మనస్ఫూర్తిగా అభినంది స్తున్నానని అన్నారు. జిల్లా ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 98 శాతం మంది ప్రజల సమస్యలను పరిష్కరించి జిల్లా నాల్గవ స్థానంలో నిల్వడానికి అధికారులు, సిబ్బంది కృషే కారణమన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా అధికారులు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న వారి వివరాలిలా ఉన్నాయి. సబ్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో ఎ. రవీంద్రరావు, డిపిఆర్వో ఎస్వి మోహన్ రావు, డిఆర్ డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డ్వామా పిడి జె. సునీత, డిఇవో సివి రేణుక, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, హౌసింగ్ పిడి యం. రజినికుమారి, గ్రామ వార్డు సచివాలయ అధికారి కె. అనురాధ, జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారిని జె. ఉషారాణి, గ్రౌండ్ వాటర్ డిడి బి. నాగరాజు, మైన్స్ డిడి కె. సుబ్రహ్మణేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ అధికారి ఎ. విద్యాసాగర్, మత్స్య శాఖ అధికారి ఎ. నాగరాజు, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ సిహెచ్ శైలజ, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ జె. సుమన్, అటవీ శాఖ అధికారి ఎవిఎస్ఆర్ కె. అప్పన, డియం హెచ్వో డా. యం సుహాసిని, జిల్లా ఉద్యాన అధికారి పి. బాలాజీ కుమార్, జిల్లా ట్రజరీ అధికారి రెహమాన్, పంచాయతీరాజ్ ఇఇ అక్కినేని వెంకటేశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి యం రుక్మాంగదయ్య, జిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డు అధికారి కె. శ్రీనివాస్, దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇవో డి. భ్రమరాంభ, జిల్లా ఒకేషనల్ విద్యా అధికారి బి. సుధాకర్, ఇంటర్మీడియట్ రీజనల్ అధికారి పి. రవికుమార్, జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ డా. కళ్యాణ వీణా, డిటిసి యం పురేంద్ర, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. వెంకటేశ్వర్లు, ఎలియం కె. ప్రియంక, ఎన్ఎస్ఇ పిడి జి. మహేశ్వరరావు, డిఎస్వో మోహన్ బాబు, నీటిపారుదల శాఖ ఇఇ పివి కృష్ణరావు, ఏప్రి ఆర్టిసీ రీజనల్ మేనేజర్ యం వై దానం, జడ్పి సిఇవో జ్యోతిబసు, వియంసి చీఫ్ ఇంజనీయర్ యం ప్రభాకర్ తదితరులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

సమాచార శాఖ ఉద్యోగులు

అలాగే జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్వి. మోహన్‌రావు, పబ్లిసిటీ అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్ వివి ప్రసాద్, టైపిస్టు వై.గౌరి మహేష్, ఆఫీస్ సబార్డినేటర్ పి.జ్యోతిప్రియ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న డిఆర్ఓ కె.మోహన్‌కుమార్



ప్రశంసా పత్రం అందుకుంటున్న సబ్ కలెక్టర్ అదితి సింగ్



ఐఅండ్‌పిఆర్ ఎస్వి మోహన్‌రావు



ఐఅండ్‌పిఆర్ పబ్లిసిటీ అసిస్టెంట్ వి.వి.ప్రసాద్



ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్
ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి...
ఎపిసిపిడిసిఎల్ బివి భాస్కర్
ఎపిఇడబ్ల్యుఐడిసి ఇఇ అనిల్‌కుమార్
ఎపిఐఐసి డిఇఇ అబ్దుల్ రహీం
ఎపిఎస్ఆర్‌టిసి డిఎం వెంకటేశ్వరరావు
ఎపిఎస్ఆర్‌టిసి ఆర్ఎం ఎంవై ధనం
సివిల్ సప్లైస్ డిఎం వెంకటేశ్వర్లు
కలెక్టరేట్ ఎఓ అమితాజ్ పాషా



కోఆపరేటివ్ ఆఫీసర్ శైలజా
గ్రౌండ్‌వాటర్ డిడి బి.నాగరాజు
డిఇఓ సివి రేణుక
డిఎఫ్ఓ అప్పన్న
జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ బాలాజి కుమార్
జిల్లా ట్రెజరీ ఆఫీసర్ రెహమాన్
జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సిఎస్ఎస్ఎన్ రెడ్డి
డిఎంహెచ్ఓ సుహాసిని
డిఆర్‌డిఎ పిడి కె.శ్రీనివాసరావు



డిఎస్ఓ జి.మోహన్‌బాబు
డిటిసి పురేంద్ర
డిటిడబ్ల్యుఓ రుక్మండయ
డ్వామా పిడి సునీత
ఫిషరీస్ డిడి నాగరాజు
జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు
జిఎస్‌డబ్ల్యుఎస్ ఆఫీసర్ అనురాధ



హౌసింగ్ పిడి రజని కుమారి
ఐసిడిఎస్ పిడి ఉమాదేవి
జెడిహెచ్ కె.విద్యాసాగర్
కెసిడివిజన్ ఇఇ పివి కృష్ణారావు
ఐడిఎం ప్రియాంక
మైన్స్ డిడి. కెసుబ్రహ్మణ్యేశ్వరరావు
పంచాయతీ రాజ్ ఇఇ అక్కినేని వెంకటేశ్వరరావు
పిహెచ్ఎంఇడి ఇఇ డి భూషణం
నందిగామ ఆర్‌డిఓ రవీంద్ర



ఆర్ఐఓ రవికుమార్
శానిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కల్యాణ వీణ
ఎస్ఎస్ఇ పిడి మహేశ్వరరావు
సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఆఫీసర్ కె.శ్రీనివాసు
ఆలయ ఇఓ భ్రమరాంబ
విఎంసి చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు
జెడ్‌పి సిఇఓ జ్యోతిబసు



అభివృద్ధికి పునరంకితమవుదాం


శాంతి కపోతాలను ఎగురవేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రోజా, అధికారులు

జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), మచిలీపట్నం అర్బన్

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్థానిక పోలీస్ కవాతు మైదానంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభ్యుదయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆర్‌కె రోజా ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ కవాతు పరిశీలించారు. స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రతీకగా తెల్ల పావురాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రోజా వివరించారు. అమరవీరుల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలన్నారు. కుల మత ప్రాంతాల పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా నవరత్నాల పేరుతో ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. రైతు భరోసా పిఎం కిసాన్ కింద గత నాలుగేళ్లలో 1.51 లక్షల మంది రైతులకు 824.26 కోట్లు అందించినట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద జిల్లాలో 188 గ్రామ సచివాలయాల పరిధిలో 37.60 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 896 పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కింద జిల్లాలో 1616.83 కోట్ల రూపాయలతో 89,824 గృహాలు మంజూరు చేయగా ఇందులో 84,783 గృహ నిర్మాణాలు మొదలుపెట్టి సుమారు 20 వేల గృహాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, అడిషనల్ ఆర్.శ్రీహరిబాబు, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

కృష్ణాజిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే విధంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రథమ బహుమతి మచిలీపట్నం నిర్మలా హైస్కూల్, ద్వితీయ బహుమతి గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్, తృతీయ బహుమతి మల్లవోలు జిల్లా పరిషత్ హైస్కూల్ సాధించాయి. తొలుత లేడీ యాంప్తిల్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 75 మంది బాలికలు 'భారతమాతకు వందనం.. నా జన్మభూమి కి వందనం విశ్వమంతా వెలుగు నింపే వేద భూమికి వందనం' అంటూ చేసిన నత్యం పలువురిని ఆకట్టుకుంది. తర్వాత గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు 'ఈ దేశం నా ప్రాణమని... ఈ దేశం నా సర్వమని.. ఈ దేశంలో జన్మించడం ఎంతో పుణ్యమని' అంటూ చేసిన నత్యం అలరించింది.

ఆకట్టుకున్న స్టాల్స్

స్థానిక పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జాషువా తిలకించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలతో స్టాల్స్‌ను ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నీటి యాజమాన్య సంస్థ శకటానికి ప్రథమ బహుమతి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శనలో జిల్లా నీటి యాజమాన్య సంస్థకు ప్రథమ బహుమతి లభించింది. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు ద్వితీయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు తతీయ బహుమతి లభించింది. జిల్లా వ్యవసాయ శాఖ కన్సోలేషన్ బహుమతి పొందింది.


కృష్ణాజిల్లా కలెక్టరేట్లో...


జిల్లా కోర్టు ఆవరణలో...


ప్రథమ బహుమతి సాధించిన నీటి యాజమాన్య సంస్థ



పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-చల్లపల్లి: విద్యుత్ శాఖ చల్లపల్లి సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పులి శివ నాగేశ్వరరావు కృష్ణాజిల్లా ఉత్తమ డిఇఇ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మచిలీపట్టణంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ చేతులమీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయనకు చల్లపల్లి విద్యుత్ శాఖ ఎఇఇ అరవింద్‌కుమార్, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. పురిటిగడ్డలో పశువైద్య శాఖలో అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి.మనోజ్‌కుమార్ జెసి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. చల్లపల్లి తహసీల్దార్ కె.గోపాలకష్ణ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్ రాష్ట్ర మంత్రి ఆర్.కే రోజా చేతుల అవార్డులు అందుకున్నారు.

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం జోన్ డిఎస్‌పి జయసూర్యకు జిల్లాస్థాయిలో ఉత్తమ పోలీసు అధికారిగా అవార్డు లభించింది. మచిలీపట్నంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కృష్ణాజిల్లా ఇంచార్జి మంత్రి ఆర్కే రోజా చేతులు మీదుగా జయసూర్య అవార్డు అందుకున్నారు. గన్నవరం డివిజన్లో పోలీస్ కేసులను పరిష్కరించడంతో పాటు నేర నియంత్రణకు సిబ్బందితో కలిసి విశేష కృషి చేసినందుకు ఆయనకు ఈ అవార్డు లభించింది.

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండల తహశీల్దారు సిహెచ్.వీరాంజనేయప్రసాద్ మంత్రి రోజా చేతుల మీదుగా ప్రశంసా పత్రం, అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ ఎ.కిషోర్, ఆర్ఐ విజయలక్ష్మి ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దారపు శ్రీనివాస్ మంగళవారం జెసి అపరాజిత సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయనకు ఎంపీపీ కొడాలి సురేష్, తాసిల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తానా, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, ఇంచార్జ్ ఇఓపిఆర్ సిహెచ్ ఉమామహేశ్వరరావు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉత్తమ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ డి.కష్ణనాయక్, ఉత్తమ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్గా కె.శ్రీనివాసరావు, ఉత్తమ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్గా టీఏఎంవి ప్రసాద్ సీఎండీ పద్మాజనార్దన్‌రెడ్డి ద్వారా మంగళవారం ప్రశంశాపత్రాలు అందుకున్నారు. జిలా స్థాయిలో ఉత్తమ డిప్యూటీ ఇంజనీర్‌గా పులి నాగేశ్వరరావు అవార్డు అందుకున్నట్లు ఎఇ నాగమలేశ్వరరావు తెలిపారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లి ఎమ్మార్వో ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న తుమ్మూరు శేఖర్ అవార్డు తీసుకోవడం పట్ల ఎమ్మార్వో మొరల సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ బీసీ సంక్షేమ బాలికల వసతి గృహ అధికారిణిగా విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తున్న టి.నాగమణి ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌సిఎస్‌కు అవార్డులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సిఎస్) కృష్ణాజిల్లా శాఖ సేవలను గుర్తిస్తూ ఐఆర్ సిఎస్ వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు, హెల్త్ కమిటీ చైర్మన్ తోట వీరేంద్రనాథ్, ప్రొఫెసర్ డి రామశేఖర్‌రెడ్డిలకు డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు అవార్డులు అందజేశారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ కష్ణా జిల్లాలో ఉత్తమ సేవలందించిన జిల్లా నియామక కార్యనిర్వాహకులు తుర్లపాటి మధు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె దిలీప్, ఇన్సి కోఆర్డినేటర్స్ ఎన్ నాగాంజనేయులు, ఎన్ ప్రవీణ్‌కుమారులకు జెసి అపరాజిత సింగ్ అవార్డు అందజేశారు.



సమిష్టి కృషితో అభివృద్ధి

కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): అధికారుల సమిష్టి కృషితో కష్ణాజిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో నిలపడం పట్ల కలెక్టర్ పి.రాజాబాబు పలు శాఖల అధికారులను ప్రశంసించారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్‌లో జాతీయ జెండాను కలెక్టర్ ఎగరవేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటివ్ అధికారిణి ఏ ఎస్ ఎన్ రాధిక, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిపిఆర్ఓ వెంకటేశ్వర ప్రసాద్‌తో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో గల తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేవారు. తర్వాత ఇటీవల ఆధునీకరించిన రెవెన్యూ రికార్డు రూమును లాంఛనంగా ప్రారంభించారు. కష్ణాజిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.జ్యోతి బసు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక జాతీయ జెండాను ఎగురవేశారు.

518 మందికి ప్రశంసా పత్రాలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన జిల్లా అధికారులు, సిబ్బంది మొత్తం 518 మందికి మంత్రి రోజా, జిల్లా కలక్టర్ పి.రాజాబాబు ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేశారు.



ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఘనంగా వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.పద్మ, వైస్ ప్రిన్సిపాల్ పి.విజయ, ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.పద్మావతి, ఎపిఒ వరలక్ష్మి, టీచింగ్ సిబ్బంది ఎన్.నిర్మలమేరి, పి.రాణి తదితరులతోపాటు వందలాది మంది ఎన్‌ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్త్ర్య దినోత్సవంపై వ్యాసరచన, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ యుహెచ్ఎస్ పిసిఒ డాక్టర్ వివేకానంద కట్టిమణి శుభాకాంక్షలు తెలిపారు.

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన


అజిత్‌సింగ్‌నగర్ : పౌర సంక్షేమ సంఘం 59వ డివిజన్ కమిటీ ఆధ్వర్యాన మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం సెంట్రల్ సిటీ కారదర్శి రమణారావు, నాయకులు అమతరావు, పి.సాంబిరెడ్డి, మంగపతి, నాగార్జున, జకరయ్య, పున్నారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ లయోలా కళాశాల వద్ద ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ మాజీ నాయకులు ఉప్పులేటి నేతాజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.





స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

విఎంసి మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ దినకర్



ప్రజాశక్తి - విజయవాడ : 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మేయర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నగరపాలక సంస్థ జెండాను కమిషనర్ ఎగురవేసారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, ఆవుతు శ్రీశైలజా రెడ్డి, చైర్‌పర్సన్ బండి నాగేంద్ర పుణ్యశీల, ఫ్లోర్‌లీడర్లు వెంకట సత్యనారాయణ, బోయి సత్యబాబు, పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీమ్, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమయోధులను స్మరించుకునేందుకు, వారి త్యాగాలను నేటి యువతకు తెలియజేసేందుకు, ప్రజల్లో దేశ భక్తిని, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి కలిగించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యాన అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికుల కృషిఫలితంగా విఎంసి అనేక అవార్డులను కైవసం చేసుకుందని అన్నారు. అందరూ సమిష్టి కృషితో మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ 120 సంవత్సరాలపైబడి చరిత్ర కలిగిన విజయవాడ అనేక రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు. మరిన్ని అవార్డులు సాదించే దిశగా, ప్రజలకు మరింత సేవలందించే విధంగా పని చేయాలని కోరారు. అనంతరం నగరపాలక సంస్థలో ఉత్తమ సేవలందించిన 101 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందించారు.

ప్రజా వైద్యులు డాక్టర్ కొంగర దేవదాస్‌కు పలువురు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ కొంగర దేవదాసుకు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. దేవదాసు (70) అనారోగ్యం కారణంగా మంగళవారం ఉదయం నగరంలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. 1953 ఆగస్టు 18న జన్మించిన ఆయన నెల్లూరు రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో ప్రజా వైద్యులుగా సేవలందించారు. అనంతరం తెలంగాణా రాష్ట్రం నల్గొండ జిల్లా హుజూరాబాద్‌లో ప్రజావైద్యశాలను స్థాపించి అక్కడే సుమారు 30 ఏళ్లకుపైగా ఎంతో మందికి వైద్య సేవలందించారు. జనరల్ ఫిజీషియన్‌గా ఆయన ఎంతో పేరు గడించారు. సామాన్యులందరికీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రజా వైద్యశాలను స్థాపించి ఎంతో మందికి ఉచితంగా వైద్య సేవలను అందించారు. కొంగర దేవదాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భార్య గృహిణిగా ఉన్నారు. ఆయన ఇద్దరు కుమారుల్లో డాక్టర్ శ్రీకాంత్ కొంగర గుంటూరు ఎండోలైఫ్ హాస్పిటల్‌లో ఎండోక్రైనాలజిస్టుగా, రెండో కుమారుడు డాక్టర్ రవికాంత్ కొంగర నగరంలోని రవి హాస్పిటల్‌లో గ్యాస్ట్రో ఎంటరాలజిస్టుగా, కుమార్తె ప్రశాంతి నగరంలో రేడియాలజిస్టుగా సేవలందిస్తున్నారు. సినీనటుడు కొంగర జగ్గయ్యకు దేవదాసు కజిన్ అవుతారు. డాక్టర్ దేవదాస్ భౌతికకాయాన్ని పలువురు వైద్యులు, నగర ప్రముఖులు సందర్శించి నివాళు లర్పించారు.

సిఎం జగన్‌కు పలువురు శుభాకాంక్షలు



ఐజిఎంసి స్టేడియంలో సిఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న సిపి కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్‌కుమార్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎంఎల్‌ఎ విష్ణు, ఎంఎల్‌సి రెహమాన్; వైసిపి తూర్పు ఇన్చార్జి దేవినేని అవినాష్

మొదటిపేజీ తరువాయి

అవినీతి మత్తులో మైనింగ్ శాఖ

రీచ్‌లలో ఎంత పరిమాణంలో తవ్వకాలు జరగాలి తదితర వివరాలను ఇచ్చేందుకు మైనింగ్ అధికారులు నిరాకరిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే నిబంధనలకు అనుగుణంగా 35 నుంచి 40 రోజుల తర్వాత మాత్రమే సమాచారం ఇస్తామని చెబుతున్నారు. కళ్లెదుటే జరుగుతున్న అవినీతిని పట్టించుకోకుండా...సమాచారం వెల్లడించడంలో కనీస పారదర్శకత పాటించకుండా మైనింగ్ అధికారులు అక్రమలకు ఊతం ఇస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలి

తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) ఎంపిటిసి, శ్రీకాకుళం, ఘంటసాల మండలం

టన్ను ఇసుక రూ. 475కు అమ్మాలని ప్రభుత్వం చెబుతోంది. కానీ శ్రీకాకుళం రీచ్ వద్ద రూ.800కు విక్రయిస్తున్నారు. కాంట్రాక్టర్ ఎంతకు అమ్మాలో తెలియదని మైనింగ్ అధికారులు చెబుతున్నారు. నాతో పాటు అచ్చంపాలెం సర్పంచ్ జి.నాగశ్రీనివాసరావు, పాపవినాశనం గ్రామ పెద్ద చిట్టిబాబు మచిలీపట్నంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చాం. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఇసుక విక్రయించాలని కోరాం.

అటవీ శాఖలో నిలిచిన ఉపాధి పనులు

పెరిగేది. అయితే గత మూడేళ్లుగా ఇలాంటి పనులన్నీ నిలిచిపోయాయి. నిధుల కేటాయింపులో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడంతో లక్షల సంఖ్యలో మొక్కలను అందించిన నర్సరీలన్నీ మోడు బారిపోయాయి. తద్వారా నర్సరీల్లో మొక్కల పెంపకం, సరఫరా వంటి కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో కూలీలకు ఉపాధి లేకుండా పోయింది. ఇదిలా ఉంటే 2018 నుంచి 2020 వరకు సామాజిక వన విభాగంలో ఎన్‌ఆర్‌జిఎస్ కింద చేసిన పనులకు రూ.30 లక్షల వరకు చెల్లింపులు కూడా నిలిచిపోయినట్లు తెలిసింది. అయితే అధికారులు మాత్రం చెల్లింపులు గతేడాది నుంచి జరుగుతున్నాయని, బకాయిలేమీ లేవని చెబుతున్నారు.

19న లోకేష్ పాదయాత్ర ప్రవేశం

మధ్యాహ్నం 2 గంటలకు ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రకాశం బ్యారేజి నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభమవుతుంది. 19, 20 తేదీల్లో విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజకవర్గాల్లో సాగుతుంది. 21న కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గానికి చేరుకుంటుంది. అక్కడనుంచి గన్నవరం నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది. అదే రోజు గన్నవరంలో బహిరంగ సభ నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎ గద్దె రామమోహనరావు, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి, గన్నే నారాయణ ప్రసాద్, యలమంచిలి గౌరంగబాబు, నందిపాటి దేవానంద్, చెన్నుపాటి గాంధీ, ఎస్.ఫిరోజ్, జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి ఉషారాణి, అడపా శివనాగేంద్ర, దాసరి గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు

నగర వీధుల్లో ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివద్ధి, సంక్షేమ రంగాలపై వివిధ ప్రభుత్వ శాఖల అలంకృత శకటాల ద్వారా నిర్వహించిన ప్రదర్శన ప్రజలనెంతగానో ఆకట్టుకుంది. విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో మంగళవారం 77వ రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ వార్డు సచివాలయం, వ్యవసాయ, పశుసంవర్థక, పాఠశాల విద్యా – సమగ్ర శిక్షా, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్, వైద్య ఆరోగ్య, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సంక్షేమం, అటవీ, పరిశ్రమలు, రెవెన్యూ శాఖలకు చెందిన 13 శకటాలను ప్రదర్శించారు. అనంతరం నగర ప్రజలు తిలకించే విధంగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నుండి బందర్ రోడ్డు మీదుగా బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్ రోడ్, గుణదల, విజయ టాకీస్ సెంటర్, పాతబస్ స్టాండ్, పోలీస్ కంట్రోల్ రూమ్, బందర్ లాకులు, బిసెంట్ రోడ్డు కలెక్టర్ ఆఫీస్ మీదుగా అలంకృత శకటాలు ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియానికి చేరుకున్నాయి. ఈశకటాలను ఆయా ప్రాంతాలలో ప్రజలు ఆసక్తిగా తిలకించారు.



చిన్నారుల ఆట... పాట... మాట

ప్రజాశక్తి-గన్నవరం: బాలల్లో దాగి ఉన్న కళను ప్రోత్సహించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని వ్యవసాయ కార్మిక జిల్లా సహాయ కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. గన్నవరం దళితవాడలో ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఆట...పాట...మాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగివున్న కళాశక్తిని వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. రాజ్యాంగంపై దాడి జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. పిల్లలే ఈ దేశానికి పట్టుకొమ్మలని,



పెనమలూరులో...

వారిని మంచి మార్గం వైపు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రజా సమస్యలపై పని చేయడంతో పాటు సామాజిక రంగాల్లో ఉన్న సమస్యలను వెలికితీయడానికి ప్రజాసంఘాలు పని చేస్తున్నాయని చెప్పారు. ఈ దేశం నుంచి మోడీని సాగనంపేందుకు ప్రతిఒక్కరూ పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శులు రామినేని రవిబాబు, చిగురుపల్లి నాగరాజు, నాయకులు మాధవరపు నాగరాజు, కూచిపూడి క్రాంతి, తిరివీధి నవీన్, ఎం.నాగేశ్వరరావు, కైలే ఏసుదాసు, సూరగని సాంబశివరావు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. **పెనమలూరు:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి ఆట. పాట .మాట. కార్యక్రమం పోరంకిలోని మానుకొండ సుబ్బారావు, సూర్యావతి కార్మికుల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మికులు పోరాటాలు చేసి సంపాదించుకున్న 44 చట్టాల్ని వెన్నుముక లేనినాలుగు 4 కోడ్లుగా ప్రభుత్వాలు మార్చాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నార్ని


గన్నవరంలో...

వెంకట్రావు, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షురాలు యనమల సరళ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎస్.కె కాసిం, ఐద్వా మండలం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, పుసులూరి లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వీసం సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ:** అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీ శివారు పల్లెపాలెంలోని అంగన్వాడి కేంద్రం వద్ద స్వాతంత్ర దినోత్సవ సమరదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత ఆటపాటలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, అంగన్వాడి యూనియన్ నాయకులు అన్నపరెడ్డి నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు విజయలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా గండి పూడ్చివేత

ప్రజాశక్తి-ఘంటసాల: ఇటీవల కురిన భారీ వర్షాలకు అచ్చెంపాలెం గ్రామ శివారులో గుండేరు కరకట్ట కోతకు గురైంది. ఈ విషయమై రైతులు సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించకపోవటంతో రైతులైన టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, అచ్చెంపాలెం సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావులు కరకట్ట బలోపేతానికి చర్యలు చేపట్టేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కోతకు గురై బలహీనపడిన ప్రాంతం సుమారు 50 మీటర్ల పొడవునా ప్రొక్లెయినర్ సహాయంతో కరకట్టను పటిష్టపరిచారు. రూ.35 వేల వ్యయంతో ఈ పనులను చేపట్టామని వారు తెలిపారు.

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్మల్ హృదయ భవన్‌లో అనాథలకు నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ చైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ మంగళవారం పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి స్వాతంత్ర్యాన్ని సాధించారని, ఈ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని అన్నారు.

ఫెన్సింగ్ పోటీలో కృష్ణాజిల్లాకు తృతీయ స్థానం

ప్రజాశక్తి-గన్నవరం: ఈ నెల 12, 13 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిన 9వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల అండర్ 20 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కృష్ణాజిల్లా బాలిక జట్టు తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు జట్టు శిక్షకులు ధనియాల నాగరాజు మంగళవారం తెలిపారు. కృష్ణా జిల్లా సాబర్ టీమ్ ఈవెంట్ నుండి ప్రాతినిధ్యం వహించిన డి.నాగ ప్రత్యూష (గన్నవరం), యస్.రమ్య (నూజివీడు), వై.మాధురి (విజయవాడ), పూజ (విజయవాడ) అసమాన నైపుణ్యం ప్రదర్శించి జట్టు విజయానికి కషి చేసినట్లు తెలిపారు. అలాగే రమ్య సాబర్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు



ఆయన వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగం సతీష్‌బాబు అభినందించారు.

సుబ్బారావు దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: సేవాతత్పరుడు, విద్యాభివద్ధికి, ప్రాంతాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ఓరుగంటి సుబ్బారావు, దుర్గ దంపతులను మంగళవారం తోట్లవల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. గత 12 సంవత్సరాలుగా తోట్లవల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులకు ఓరుగంటి సుబ్బారావు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేస్తూ వచ్చారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ విద్యా సంవత్సరం వల్లూరు హన్సికకు రూ.20వేలు, నబిలాకు రూ.15 వేలు, గిరిధర్‌కు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేశారు. అంతేకాకుండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.15 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రధాన ఉపాధ్యాయులు ఫణి కొనియాడారు.ఈ సందర్భంగా జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, ఉప ఎంపీపీ మల్లంపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : సిఐటియు


జంక్షన్‌లో...

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

స్వతంత్ర పోరాటం స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు అన్నారు. హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల సెంటర్లో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సిమెంట్ ముఠా సీనియర్ మేస్త్రి తిరుమల శెట్టి సుబ్బారావు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను నేడు పాలకులు కాలరాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజనాల సురేష్, తాళం మధు, నోచర్ల నాగేశ్వరరావు, కాజా, నాగరాజు, వెంకన్న, రాము, ధర్మారావు పాల్గొన్నారు.
ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ఆటోనగర్‌లో సిఐటియు నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొంతు వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి రేపాని కొండ, సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి పి రజిని, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కె సమీర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బండి శ్రీను, చల్లా రాంబాబు, ఎస్ కె మోహిద్దున్ భాష, ఆంజనేయులు పాల్గొన్నారు. రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు కె.కిరణ్‌కుమార్, కార్యదర్శి రంగరావు, కోశాధికారి రామరావుల ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ వద్ద గల యూనియన్ కార్యాలయంలో యూనియన్ గౌరవాధ్యక్షులు పొంగులేటి జయరాజు, స్టేషన్ మాస్టర్ డి.రమేష్, పిడబ్ల్యూ శ్రీనివాసరావు, సిపిడబ్ల్యూ కె.శ్రీనివాసరావు, ఐఓడబ్ల్యూ ప్రసాద్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


గుడివాడలో...

తాడంకిలో విద్యార్థులతో ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-పమిడిముక్కల: వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి రోజా అన్నారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని తాడంకి పాఠశాలలో నా భూమి నా మట్టి నా దేశం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందే విధంగా కషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్, కలెక్టర్ రాజబాబు, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక, పమిడిముక్కల జడ్పిటిసి ఏను వెంకటరమణ కుమారి, సర్పంచ్ జంపాల ధనలక్ష్మి పాల్గొన్నారు.



భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): వృద్ధులు, అనాథలు, వికలాంగులకు ఆకలి తీర్చాలన్న సదుద్దేశంతో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి, అమరావతి హెల్పింగ్ హ్యాండ్స్, కోట వారి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం అన్నదాన వితరణ చేయడం జరుగుతుందని కోట వారి చేయూత ఫౌండేషన్, ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో జంక్షన్ నాలుగు రోడ్ల వెంబడి పలువురికి భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్, రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీం బాష, ఆకుల రాము, ఫేమస్ టైలర్ కొమ్మూరి సాంబశివరావు, జింక నల్లగామ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు రివార్డు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం వికెఆర్ కళాశాల విద్యార్థులకు 25 వేల రూపాయల నగదు రివార్డులను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి: మంగళాపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. సొసైటీ సభ్యుడు రైతు గొరిపర్తి శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను భార్య నాగ కోటేశ్వరమ్మకు మంగళాపురం పీఏసీఎస్ చైర్మన్ పేరం నాగిరెడ్డి, గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరావు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈఓ చంద్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం: శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.యస్.రావు 76వ జయంతి సందర్భంగా మంగళవారం గన్నవరంలోని బికెఆర్ వృద్ధాశ్రమంలోని వద్ధులకు అన్నదానం చేశారు. అమ్మ చిల్డ్రన్ హోమ్‌లోని అనాథ పిల్లలకు, బికెఆర్ వృద్ధాశ్రమ సేవా సంఘం వెల్దిపాడు గ్రామంలోని వద్ధులకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఏజీఎంలు, డీన్లు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు: బాగా చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఆవోపా ముందుంటుందని సంస్థ అధ్యక్షుడు నేరేళ్ల తేజసాయి వెంకట్, ఆవోపా గౌరవాధ్యక్షులు వెంట్రప్రగడ వీరాంజనేయులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) రాష్ట్ర అధ్యక్షుడు తాడిపర్తి రాంబాబు ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఏటా ఆర్థిక సహాయం అందజేస్తారు. ఈ ఏడాది చాగంటిపాడు గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు తమ్మన ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, సుధాకర్ పాల్గొన్నారు.

మోటార్లకు విద్యుత్ సదుపాయం

ప్రజాశక్తి-గన్నవరం: సూరంపల్లి గ్రామములో గంగినేని చెరువు కింద 320 ఎకరాల్లో 250 మంది రైతులకు విద్యుత్ మోటార్ల ద్వారా సాగునీరు అందించేందుకు వీలుగా త్రీఫేస్ కరెంటు సదుపాయాన్ని ఎమ్మెల్యే వంశీ కల్పించారు. అందుకు లక్షన్నర రూపాయలు విద్యుత్ శాఖకు చెల్లించారు. ఈ మధ్య కురిసిన వర్షాలకు పొలాలలో నాట్లు వేశారు. అయితే వర్షాభావం వల్ల నాట్లు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించ విద్యుత్ ఏర్పాటుకు కావాల్సిన రూ.1.50 లక్షలను విద్యుత్ శాఖ అధికారులకు చెల్లించారు.

17న మునేరు ఆయకట్టు రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - నందిగామ, పెనుగంచిప్రోలు: మునేరు ఆయకట్టు రైతుల అవగాహన సదస్సు ఈనెల 17న ఉదయం 10 గంటలకు మున్నేటి అవతల గల హరి గార్డెన్స్ నందు జరుగుతుందని, ఈ సదస్సుకు ఆయకట్టు రైతులు, కౌలు రైతులు, రైతు సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం నాయకులు సి. హెచ్. హనుమంతరావు, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎమ్. చంద్ర శేఖర్ లు పిలుపు నిచ్చారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ మండలంలోని మున్నేరు ఆయకట్టు రైతుల గ్రామాలకు వెళ్లి రాజకీయాలకు అతీతంగా రైతులు, కౌలు రైతులను కలిసి పరిస్థితులను వివరిస్తూ ఈ సదస్సుకు హాజరు కావాలని కోరారు.



నిరసనలో రైల్వే కాంట్రాక్టు కార్మికులు

రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల వినూత్న ప్రదర్శన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వే స్టేషన్లో రక్షక, పద్మావతి కాంట్రాక్ట్ సంస్థలు తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులు తమను పనిలో పెట్టుకోవాలని వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం మస్టర్ పాయింట్ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ నరసింహులు ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి ఏ కమల, వై ఆదిలక్ష్మి పూలమాలతో సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి కార్మికులు తమను పనిలో పెట్టుకోవాలని వినూత్నంగా ఖాళీ గిన్నెలు, వంట పాత్రలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో కార్మికులు పొట్టలు కొట్టొద్దు, బాబు- పని ఇవ్వండి బాబు, పస్తులు ఉన్నాం బాబు-పని ఇవ్వండి బాబు. పాత పనోళ్ళం బాబు-పని ఇవ్వండి బాబు. నీ లాభాల కోసం మమ్ములను రోడ్డున పెట్టొద్దు బాబు అంటూ నినదిస్తూ కాంట్రాక్టర్ నీ కోరుతూ ప్రదర్శన చేశారు. ప్రదర్శన అనంతరం నరసింహులు, కమల మాట్లాడుతూ. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో అక్రమాలకు ఒడిగడుతున్న కాంట్రాక్టర్లపై పోరాటం కొనసాగిస్తామన్నారు. అన్యాయంగా రక్షక్, పద్మావతి కాంటాక్ట్ సంస్థలు కార్మికుల పొట్టలు కొట్టాయని చెప్పారు. ఈ ప్రదర్శనలో ఈ.వీ. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్‌లో రిషితకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రాష్ట్రస్థాయి అండర్ -11 బాలికల చదరంగం పోటీలలో నారాయణ రిషిత ప్రథమ స్థానం సాధించిందని ది విజయవాడ చెస్ అసోసియేషన్ సెక్రటరీ మందుల రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు శ్రీకాకుళంలో రాష్ట్రస్థాయి అండర్ -11 బాలికల చదరంగం పోటీలు జరిగాయని తెలిపారు. పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి సుమారు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈటోర్నమెంట్ మొత్తం 8 రౌండ్లుకు జరగగా ఏడు పాయింట్లు సాధించిన రిషిత ప్రథమ స్థానం సాధించినట్లు తెలియచేశారు. అలాగే అక్టోబరు 1వ తేదీ నుండి విశాఖపట్నంలో జరిగే జాతీయ స్థాయి చదరంగం పోటీలలో మన రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుందని తెలిపారు. ఈసందర్భంగా రిషితను చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. అక్బర్ భాషా అభినందించారు.


విజేత రిషిత

మతోన్మాదుల నుండి దేశాన్ని కాపాడుకుందాం !

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్ పిలుపు

ప్రజాశక్తి - నందిగామ : 77ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక చైతన్య కళాశాల నుండి గాంధీబొమ్మ విగ్రహం వరకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నందిగామ మండల కమిటీ ఆధ్వర్యంలో 77 మీటర్ల జాతీయ జెండాతో అజాది ర్యాలీ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 200 సంవత్సరాల పోరాడి తెల్ల దొరల నుండి దేశ స్వాతంత్ర్యం కోసం అశువులు బాసిన అమరుల స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. వారు కలలుగన్న స్వాతంత్ర్యాన్ని నేడు పాలకులు వంచిస్తున్నారని వాపోయారు. నేటికీ దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఉన్నాయన్నారు. అందరికి విద్య ఉపాధి నేటికి ప్రశ్నార్ధకంగా మారిందని, దేశంలో ఎన్నడూ లేని నిరుద్యోగం నేడు ఎదుర్కొంటున్నామని అన్నారు. బి.జె.పి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతం మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. ప్రాంతాల మధ్య విభేదాలు గొడవలు సష్టించడం తద్వరా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని విమర్శించారు. మహిళలకు భద్రత కరువైందని అన్నారు. గాంధీని చంపిన గాడ్సేకి బిజెపి నాయకులు విగ్రహాలు పెట్టడం గొప్పవాడిగా కీర్తించటం ఏమిటని ప్రశ్నించారు. మణిపూర్ ఘటన దేశాన్నీ దిగ్భ్రాంతికి గురిచేసిందని తెగల మధ్య శాంతిని నెలకొల్పాల్సింది పోయి ఇంకాస్త గొడవను పెద్ద చేసేందుకు బిజెపి యత్నిస్తుందని వాపోయారు. వందరోజులవుతున్నా నేటికీ సమస్యను పరిష్కరించకపోవడం డబుల్ ఇంజన్ ప్రభుత్వ యొక్క వైఫల్యం అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిజమైన దేశభక్తులు మేమే అని బి.జె.పి గొప్పలు చెప్పుకోవడమే సరిపోయిందని తెలిపారు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజల హక్కులను కాల రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులని రాజ్యాంగం చెబుతుంటే మన పాలకులు మాత్రం ప్రజలను బానిసలు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే హక్కును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో దేశ అభివద్ధి, పురోగతి కోసం పాటు పడాలని, దేశాన్ని విచ్ఛిన్నం చేసే బిజెపి విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, నందిగామ మండల కార్యదర్శి జి.గోపినాయక్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.కె జాహిద, సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కే.గోపాల్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి జె.రవి, ప్రజాసంఘాల నాయకులు కే.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


నందిగామలో జాతీయ జెండాతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

ఐటిసి బ్రాండ్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐటిసి బ్రాండ్ ఉత్పత్తులు సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన బిస్కెట్లను మార్కెట్లోకి ఆవిష్కరించినట్లు సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హరిష్ షేర్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయం ద్వారా ఉత్పత్తులను వివిధ ప్రాంతాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కింగ్ ఆఫ్ బిస్కెట్స్ పేరుతో మార్కెట్లోకి తీసుకువచ్చిన ఈ బిస్కెట్లను ఎక్కువ మందిని ఆకట్టుకుంటున్నాయని, వీటికి షారూఖ్‌ఖాన్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికచేసినట్లు తెలిపారు. ఈ ఉత్పత్తులను వినియోగదారులకు తెలియచేసేందుకు గానూ వివిధ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో ఐటిసి పెద్ద ఎత్తున నూతన ఉత్పత్తులను తీసుకువచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు.


వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

ప్రత్యేకాధికారికి కార్మికుల వినతి

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : గొల్లపూడి గ్రామపంచాయతీ కార్మికులు అధికారులను కలిసి హైకోర్టు తీర్పు అమలు చేయాలని వి. ఎస్. ఐ. పి. ఎఫ్. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పంచాయతీ కార్మికులు చనిపోయినప్పుడు దహన సంస్కారాలకు 15000 రూపాయలు అందించాలని వినతి పత్రం స్పెషల్ ఆఫీసర్ గారికి ఈవో గారికి వినతి పత్రం అందించడం జరిగినది వారు స్పందించి మీరు ఇచ్చిన అర్జీని అమలయ్యేలాగా చూస్తాను అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో చోడవరపు సుబ్బారావు. ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ కార్మికుల ప్రధాన కార్యదర్శి. మరియు. ఎం ఆనందరావు. డి వెంకయ్యమ్మ. డి నాగేశ్వరావు. జి మోహన్రావు. జి చిరంజీవి మరియు మరియుకార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ అజిత్ సింగ్ నగర్ : కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో వివిధ వత్తుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని కోరుతూ సెంట్రల్ ఎమ్మెల్యేకి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కృష్ణ హోటల్ సెంటర్, గవర్నమెంట్ ప్రెస్ వద్ద భవన నిర్మాణ రంగ కార్మికులతో గ్రూప్ మీటింగ్, కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సరియైన ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉపాధి చూపించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు గత 4 సంవత్సరాల నుంచి సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. కార్మికులకు సంక్షేమ గుర్తింపు కార్డులు ఇవ్వడంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సెంట్రల్ సిటీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యం.బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తూ ఇచ్చిన సర్క్యులర్ 1214 ను తక్షణమే రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు నుండి ప్రభుత్వ ఇతర అవసరాలకు జీవో నెంబర్ 17 ద్వారా తీసుకున్న రూ 831 కోట్ల ల బోర్డు నిధులను తక్షణమే సంక్షేమ బోర్డుకు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆగస్టు 21వ తేదీ కార్మికులందరూ పని బంద్ చేసి నందమూరి నగర్ సాయిబాబా గుడి వద్ద నుండి జరిగే ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనాలని కార్మికులందరూ ఐక్యంగా పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షులు పవన్ కుమార్ సెంట్రల్ సిటీ నాయకులు షేక్ నాగూర్ ,షేక్ కరి ముల్లా,కోటేశ్వరరావు పెద్ద సంఖ్య లో కార్మికులు పాల్గొన్నారు.


కరపత్రాలు చూపుతున్న కార్మికులు

ఉచిత బస్ పాసులు పంపిణీ

ప్రజాశకి - పెనుగంచిప్రోలు :: మండలంలోని కొనకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని, ,విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ ఆధ్వర్యంలో డాక్టర్ జగదీష్ వెంగల , శాంత కుమారి బాణావతుల సౌజన్యంతో జగ్గయ్య పేట ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ నాగేశ్వర రావు ఉచిత బస్సు పాసులను అందజేశారు .. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థినులకు ఆర్టీసీ బస్సులలో, వారి గ్రామం నుండి పాఠశాలకు ఉచితంగా ప్రయాణమునకు అనుమతించగా, ఉచిత బస్సు పాసుల ముద్రణ , లామినేషన్ కొరకు ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థులకు అయ్యేఖర్చు 50లను ఆర్టీసీ అధికారులు దాతల సహాయంతో విరాళం తీసుకుని ఉచితంగా బడి పిల్లలకు బస్సు పాసులు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

వ్యాసరచన 'నృత్య పోటీలు'

ప్రజాశక్తి - తిరువూరు : స్వాతంత్ర దినోత్సవాన్ని పురిష్కరించుకుని తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆ ధ్వర్యంలో బోసుబొమ్మ సెంటర్లోని ఎస్కేపి కాంప్లెక్స్ ప్రాంగణంలో సోమవారం రాత్రి నిర్వహించిన వ్యాసరచన, డాన్స్ పోటీలలో నాగార్జున హైస్కూల్ విద్యార్థులు అధిక బహుమతులు కైవసం చేసుకున్నట్లు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు మంగళ వారం తెలిపారు. వ్యాసరచ పోటీలో సీనియ ర్ విభాగంలో వరస మూడు బహుమతుల ను నాగార్జున విద్యార్థులు దక్కించు కున్నార న్నారు. జూనియర్సు విభాగంలో నాగార్జున స్కూల్ విద్యార్థి సెకండ్ బహుమతి దక్కిం చుకోగా ప్రథమ, తతీయ బహుమతులను చైతన్య స్కూల్ విద్యార్థులు సొంతం చేసుకు న్నారని తెలిపారు. గ్రూపు డాన్స్ పోటీల్లో సీనియర్ భాగంలో మొదటి బహుమతి నాగార్జున స్కూల్ విద్యార్థులు, రెండవ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాటశాల విద్యార్థులు, మూడవ బహుమతి నారా యణ స్కూల్ విద్యార్థులు, జూనియర్సు విభాగంలో మొదటి బహుమతి నారాయణ స్కూల్ విద్యార్థులు, రెండో బహుమతి నాగా ర్జున విద్యార్థులు, మూడవ బహుమతి ప్రభు త్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు దక్కించు కున్నారని వెల్లడించారు.

పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ వారి నూతన శాఖను మంగళవారం పటమట పంటకాలువ రోడ్, అశోక్ నగర్, కానూరు, నందు పాపులర్ షఉ మర్ట్ అధినేత చుక్కపల్లి అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బత్తుల సాంబశివరావు , నీలం పవన్ కుమార్ , అరవపల్లి యుగంధర్ , తలంకి సాంబశివరావు , ఉప్పలపాటి శ్రీనివాస్ గౌరవ అతిధులుగా హాజరై వారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, తాను ఫౌండర్ చైర్మన్ గా ప్రారంభించిన ఈ సొసైటీ 10సం?లు పూర్తి చేసుకుని దినదినాభివద్ధి చెందుతూ 220 కోట్ల టర్నోవర్ తో ముందుకు సాగడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు.